ఆంధ్రభూమి వివిధ వార్తా సంపుటి
ఆదివారం 21-12-1975

1975లో మెరుగైన ఆర్థిక వ్యవస్థ

మన దేశంలో ఆర్థిక వ్యవస్థ గత కొద్ది సంవత్సరాలలో ముఖ్యంగా 1971 నుంచి ఇంతకు ముందెన్నడూ కనీవినీ ఎరుగని ఒడిదుడుకులకు లోనయింది. దేశంలో పరిస్థితులు, ఇతర దేశాలలో పరిస్థితులు కూడా ఇందుకు కారణభూతమయ్యాయి. అంగ్లా దేశ్ లో 1971 లో తీవ్ర సంక్షోభం ఏర్పడి ఎప్పుడు సుమారు కోటిమంది శరణార్థులు కట్టుబట్టలతో మనదేశానికి పారిపోయివచ్చారు. నెలల తరబడి అన్నిలక్షల మంది పోషణ భారం మనపై పడింది. ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి ఈ సహాయక కార్యక్రమం నిర్వహింపబడింది. ఆ తర్వాత దేశంలో విస్తృత ప్రాంతాలలో అనావృష్టి ఏర్పడిన కారణంగా వ్యవసాయోత్పత్తి బాగా తగ్గుముఖం పట్టింది.

ఆహారధాన్యాల కొరత, రసాయన ఎరువులు, పెట్రోలియం వస్తువుల మొదలైన వాటి సరఫరా తగ్గడం వంటి వాటి మూలంగా పారిశ్రామికోత్పత్తి కూడా తగ్గుముఖం పట్టింది. అదే సమయంలో లోటు బడ్జెటు మూలంగా పెద్ద మొత్తంలో ద్రవ్యం చలామణీలోకి వచ్చింది. వీటి అన్నింటిమూలంగా దేశంలో తీవ్ర ద్రవ్యోల్బణ పరిస్థితి ఏర్పడింది.

ఇంతేకాక 1974 సంవత్సరారంభంలో పెట్రోలియమ్ ఉత్పత్తులు, ఆహారధాన్యాల, రసాయన ఎరువుల ధరలు విపరీతంగా పెరగడంతో మనం ఇతర దేశాలకు చెల్లింపవలసిన సొమ్ము మొత్తాల విలువ పెరగడంతో ద్రవ్యోల్బణం తీవ్రరూపం దాల్చింది. ధరల స్థాయి పెరిగిపోవడంతో మన దిగుమతులకు ఎక్కువ సొమ్ము విదిగా చెల్లింపవలసి వచ్చింది. అత్యవసరమైన ముడిసరుకులు ఇతర వాణిజ్య సరుకులకు కొరత ఏర్పడడంతో సరుకులు కొంగతనంగా నిలువచేసేవారికి, నల్లబజారులో అమ్మేవారికి, సరుకుల కొంగ రవాణాదారులకు విపరీతంగా డబ్బు సంపాదించడానికి, దాని ఫలితంగా మన ఆర్థిక వ్యవస్థపై దెబ్బ తీయడానికి అవకాశం కలిగింది.

ద్రవ్యోల్బణానికి దారితీసే ధరల పెరుగుదల సాలుసరి రేటు 1971-72లో 4 శాతం మాత్రమే. అది 1972-73లో 9.9 శాతానికి, 1973-74 లో 22.6 శాతానికి పెరిగింది. 1974-75 సంవత్సర ప్రథమార్థంలో ధరలు ఎక్కువగా పెరిగి 1974 సెప్టెంబరు మూడవ వారంలో గరిష్ఠస్థాయికి చేరుకొన్నాయి.

ఇటువంటి పరిస్థితులలో ద్రవ్యోల్బణాన్ని అరికట్టడం ప్రభుత్వ ప్రథమకర్తవ్యం అయింది. అందువల్ల ద్రవ్యోల్బణం పెచ్చు పెరగకుండా నివారించేందుకు 1974 జూలైలో ద్వితీయ ఆర్థిక వ్యవహారాల పట్టం క్రింద వివిధ చర్యలు తీసుకొన్నారు. 1974-75 నాటి వార్షిక బడ్జెట్ పార్లమెంటులో ప్రవేశపెట్టి కొద్దికాలం గడవకముందే ఈ బిల్లు తీసుకొనిరావలసివచ్చింది అంటే అప్పటి పరిస్థితి ఎంత తీవ్రంగా ఉన్నదో అర్థం చేసుకోవచ్చును.

దనం విత్తులపరిధిగా వలామజీలోకి రాకుండా నివారించడానికిగాను ప్రభుత్వ ఖర్చులు తగ్గించారు. ఋణాలు ఇవ్వడం తగ్గించారు. అధి వృద్ధి ఎత్తకాలకూ, కీలకపరిశ్రమల స్థాపనకూ పెట్టుబడి పెట్టే నిమిత్తం ద్రవ్యోల్బణానికి దారితీయని ఇతర పద్ధతులలో పెద్ద ఎత్తున వనరుల సమీకరణ జరిగింది. ఎగుమతులపై ఎక్కువగా వాడే అత్యవసర సరకులు పెద్ద మొత్తాలలో దిగుమతి చేయడం వాటిని సహకార సంఘాలు మొదలైన వాటి ద్వారా సక్రమంగా పంపిణీ చేయడం జరిగింది. ఉత్పత్తిపెంపొందించ చేయడానికి, పూర్వం కంటె ఎక్కువగా సొమ్ము ఆవా చేయడానికి వివిధ రంగాలలో పరిశ్రమల స్థాపనకు పెద్ద మొత్తాలలో పెట్టుబడి పెట్టడానికి ప్రోత్సాహం కల్పించారు. ఇతరేతర సంస్థ విస్ఫోటాలను పట్టివేయడానికి గట్టి చర్యలు తీసుకొన్నారు.

ప్రభుత్వం ముఖ్యంగా జాగ్రత్తపడి వివిధ చర్యలు తీసుకొన్న ఫలితంగా ద్రవ్యోల్బణం తీవ్రత తగ్గింది. వస్తువుల ధరలు క్రమంగా తగ్గుముఖం పట్టాయి. అధికారిక లెక్కల ధరలసూచి (1961-62లో వంద పాయింట్లు ప్రాతిపదికగా తీసుకొంటే) 1974 సెప్టెంబరు మూడవ వారంలో 330.7 పాయింట్లు ఉండగా అది క్రమంగా తగ్గుతూవచ్చి 1975 ఏప్రిల్ మొదటి వారంలో 305.9 పాయింట్లకు చేరుకొన్నది. 1974 సెప్టెంబరులో ద్రవ్యోల్బణం పెరుగుదల సాలుసరి రేటు 32 శాతం వరకు ఉండగా అది 1975 ఏప్రిల్ మొదటి వారంలో 7 శాతానికి తగ్గింది.

కొంగ సరుకుల రవాణాదారులను పిడిచి పెట్టాలని న్యాయస్థానాలు తీర్పు ఇవ్వడం, ఎటా వ్యాపారి లోపాలు తలపెట్టడం ప్రకటించడం ద్వారా ఆర్థిక సంవత్సరం మొదటికొద్ది నెలలలో అధికారిక లెక్కల ధరల సూచిలో మళ్ళీ పెరుగుదల కల్పించింది. అందువల్ల అంతకుముందున్న నెలలలో కల్పించిన లోపాలను పెంటనే సవరించడలని పిచ్చింది. అలా చేయడం ద్వారా సంఘ విద్రోహులను అదుపులోకి తీసుకోవడానికి వీలుకలిగింది. 1975 జూన్ మాసాంతం నాటికి ధరల సూచి అంతకుముందు సంవత్సరంలో ఉన్నస్థాయిలోనే ఉన్నది. ద్రవ్యోల్బణం ప్రవేగం అంతటా ఉన్నది. అయితే ద్రవ్యోల్బణం పెచ్చు పెరగకుండా అరికట్టడానికి, ఈ రంగంలో వెంటనే ఫలితాలు సాధించడానికొన్ని దేశాలు తీవ్ర కృషి చేశాయి. వీటిలో భారతదేశం ఒకటి. ఇప్పుడు మన దేశంలో ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టింది.

పైన పేర్కొన్న పరిస్థితుల దృష్ట్యా ప్రధాని ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమంలో ద్రవ్యోల్బణ నివారణకు ఎక్కువ ప్రాధాన్యం కల్పించారు. ధరలు పెరగకుండా నివారించడానికి, దొంగతనంగా సరుకులు నిలువచేసేవారికి, దొంగ సరుకుల రవాణాదారులకూ ఓ కంట కనిపెట్టి వారి ఆటలు సాగకుండా చెయ్యడానికి తీవ్ర కృషి జరపడంతోపాటు అత్యవసర పరిస్థితి ప్రకటించిన కొద్దిరోజుల తర్వాత ప్రధాని ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమంలో తక్కువ ఆదాయం వచ్చేవారికి ఆదాయంపన్ను తగ్గించడం, నిత్యావసర వస్తువులు అందరికీ అందుబాటులో ఉండేలా చెయ్యడానికి, వాటిని సహకార సంఘాలు, ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉండే విక్రయ కేంద్రాల ద్వారా పంపిణీ చెయ్యడంవంటి సహాయక కార్యక్రమాలు నిర్వహించాలని కూడా ఉద్దేశించారు. ముఖ్యంగా కంట్రోలు ధరకు ఇచ్చే వస్తువులు ఇలా సహకార సంఘాలు మొదలైన వాటి ద్వారా అయ్యేందుకు ఏర్పాట్లు చేశారు. సమాజంలో బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు అత్యవసర సరుకులన్నీ తక్కువ ధరకు సరఫరా చెయ్యడానికి కూడా ఇలా ఏర్పాట్లు చేశారు. ఈ చర్యలు తీసుకొన్న ఫలితంగా వివిధ వస్తువుల ధరలు మరింత తగ్గుముఖం పట్టాయి. ఇంతేకాక వివిధ రంగాలు అందుకు ముఖ్యంగా వ్యవసాయరంగంలో ఉత్పత్తి పెంపొందించుచెయ్యడానికి గట్టిగా కృషి చేస్తున్నారు. కనిపరంగా లలో ఉత్పత్తి బాగా పెరిగితే ద్రవ్యోల్బణం మరింతగా తగ్గుముఖం పడుతుంది.

హస్తవాసి

బి. విద్యాసాగర్

సుశీల న్యూస్‌పేపరు చదువుతూ వుండగా, రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా సన్మానింపబడిన ప్రముఖుల పేర్లకు సంబంధించిన వార్త ఆమెను ఆకర్షించింది. అందులో డాక్టర్లు, ఇంజనీర్లు, కాష్ఠపేత్తలు మున్నగు వారి పేర్లు వున్నాయి. అవి చూస్తుండే లిస్టులో సిస్టర్ మంగమ్మ పేరు కూడా వుంది. సుశీల ఆశ్చర్యపోయింది. మంగమ్మకు సంబంధించిన వివరాలు కూడా ప్రచురించారు. ఆమే సందేహంలేదు. 15 సంవత్సరాల క్రితం ఆమెనుచూసి తాను అసహ్యించుకుంది. ఆ రోజుల్లో ఆమె హస్తవాసిమంచిది కానే కాదని పుండేది. ఆమె సర్జరీగా సేవ చేసే. పరలోకానికి టికెట్లు పుచ్చుకున్నట్లు ప్రజలభావించే వారు. ఆమె దగ్గరకు వచ్చి సేవ చేస్తానంటే, రోగులు భయపడేవారు. "అమ్మా! మాకు యింకా కొన్నాళ్లు బ్రతకాలని వుంది నీకు పుణ్యం వుంటుంది. మా దగ్గరకు రమాకు" అనే వారు రోగులు.

మంగమ్మ దురదృష్టంకొద్దీ ఆమెను సామాన్యంగా ఒప్పుకుంటే చాలదానికి సిద్ధంగావున్న రోగులకు పరిచర్యలు చేయడానికి డాక్టర్లు వినియోగించుకునే వారు. ఆ రోజుల్లో అందువలన ఆమె చేతి మీదుగా చాలా రోగులు మరణించారు' ఆమెను ప్రత్యేకంగా యిలాంటి రోగులకు పరిచర్యలు చేయడానికి నియమించడానికి కారణం లేకపోలేదు ఆమెకు వోర్డు. సహనం వున్నాయి.

ఆమె చాలా మంచిది అనుభవంకలది. రోగాల గురించి, మందుల గురించి ఆమెకు బాగా తెలుసు. ఆమె చిరునవ్వులో, రోగులకు మర్యాదగాతీయని మాటలు చెపుతూ సేవ చేయగలదు.

సుశీల మెడికల్ కాలేజీలో యం. బి. బి. యస్. మూడవ సంవత్సరం చదువుతూ వుండగా, సిస్టర్ మంగమ్మలో పరిచయం అయింది. అప్పుడామెకు 20 సంవత్సరాలు. రోగులను ఎంతో శ్రద్ధలో, జాగ్రత్తగా, మర్యాదగా సేవ చేస్తూవుండేది. ఆమెపోర్టు, సహనం గమనించి, డాక్టర్లు, ఆమెను వృద్ధులు, ప్రాణాపాయ స్థితిలోవున్న రోగులకు సేవ చేయడానికినియమించే వారు. అరోగులు మరణించడంలో ఆమెకు చెడ్డపేరు వచ్చింది. ఆమె సేవ చేస్తే, రోగి త్వరగా మరణిస్తాడని ఎక్కడ ఆమెపై అభాండం వేశారు.

సుశీల ఆలోచిస్తూవుంటే పాఠక సంవత్సరాల క్రితం రోజులు. జ్ఞాపకానికి వచ్చాయి.

సుశీల, రాధ ఒకరోజు హాస్పిటల్‌కు వెళ్ళినప్పుడు డాక్టర్ ఉషారాణి, మంగమ్మను వారికి పరిచయం చేసింది. "ఈమె సిస్టర్ మంగమ్మ. ఈ మధ్య కొత్తగా చేరిన నర్సు. "ఆమె వారికి నమస్కరించింది. మంగమ్మకు సుశీల, రాధను కూడా పరిచయం చేసింది. సుశీల,మంగమ్మ వంక చూసి, బాగానే అందంగా వుందనుకుంది మనస్సులో. ఇంతలో మంగమ్మ.

"నేను వెళ్ళి వస్తానండీ డాక్టరుగారూ! పదహారో నెంబరు బెడ్‌లో వున్న పేషంట్‌ను చూసిరావాలి" అని వెళ్ళిపోయింది.

"ఈ నర్సుకు డ్యూటీ ప్రధానం లాగున్నదే!" అంది సుశీల నవ్వుతూ

"అవును! ఎన్ని పనులువున్నా డ్యూటీసంగతి మరచిపోదు. ఎప్పుడూ హాస్పిటల్‌కు లేటుగా రాలేదు. ఎమర్జన్సీ కేసు పేషెంట్ల విషయం ఈమె చూస్తున్నది జాగ్రత్తగా. మంచితీయని మాటలు చెపుతూ రోగులకు సేవ చేస్తుంది." అంటూ డాక్టర్ ఉషారాణి మంగమ్మను పెచ్చుకుంది.

"ఇంతకుముందు మంగమ్మ హడావుడిగా 16వ నెంబరు బెడ్‌కు పరుగెత్తుకు వెళ్ళింది. అక్కడ రోగి పరిస్థితి యెలావుంది?" అని అడిగింది. సుశీల.

"ప్రమాదస్థితి తప్పింది. ఇప్పుడు ఆమె కోలుకుంటున్నది." అంది ఉషారాణి.

రెండురోజుల తర్వాత ఉషారాణి కనిపిస్తే, సుశీల అడిగింది. "పదహారో నెంబరు బెడ్‌లో రోగి పరిస్థితి యెలావుంది?'

"ఆమె ఈ ఉదయం మరణించింది. వాళ్ళబంధువులు శవాన్ని అంత్యక్రియలకోసం తీసుకువెళ్ళారు.

కథానిక

మంగమ్మ దురదృష్టమేమిటోకానీ, ఆమె సేవచేసిన రోగులు ఈమధ్య చాలామంది చనిపోయారు." అంది.

సుశీల మంగమ్మ పరిస్థితి చూసి జాలి, ఆసహ్యం కలిగాయి. ఈమె హస్తవాసిమంచిదికాదనీ అభిప్రాయం కలిగింది. రోగులు ఆమెనుచూసి యెందుకు భయపడుతున్నారో. అర్థం అయింది.

సుశీల నాలుగోసంవత్సరం చదువుతూ వుండగా తరచు హాస్పిటలికి వెళ్ళేది. ఆ ప్రయత్నం నర్సులద్వారా మంగమ్మ వివరాలు మరికొన్ని తెలిసాయి. మంగమ్మ పుట్టినప్పుడే తల్లిని పోగొట్టుకుంది. మంగమ్మ తల్లికి కాన్పు కష్టంఅయి జన్మనిచ్చిన ప్రసవించినప్పుడే మరణించింది. మంగమ్మ తండ్రియెవరో యెవరికీ తెలియదు. మంగమ్మ అనాథాశ్రమంలో పెరిగింది స్కూలుచదువు అయినాక నర్సుగా హాస్పిటల్‌లో చేరింది. ఆమె తనజీవితం రోగులకు సేవచేయడానికి అంకితం యివ్వడానికి నిశ్చయించుకుంది. రోగులకు సేవచేస్తుంటే ఆమెకుతృప్తి, ఆనందం కలిగాయి. ఆమె యెన్నడూ రోగులపై విసుక్కోవడంకానీ, వారికి బాధకలిగించేటట్లు ప్రవర్తించడంకానీ జరుగలేదు. తను చేయవలసినడ్యూటీ కంటె యెక్కువగంటలు పనిచేయడానికి ఆమె యెన్నడూ బాధపడలేదు, పైగా మిగతా నర్సులకు వారిపని నిర్వహణలో సహాయం చేయడానికి ప్రయత్నించేది. ఎవరయిన నర్సుకు అర్జంటుగా పనివుంటేమంగమ్మనుతమ స్థానంలో పనిచేయమని కోరితేచాలు ఆమె పెంలనే అంగీకరించేది. ముఖ్యంగా సీరియస్‌గావున్న రోగులకు సేవచేయడంలో ఆమె ఆసక్తిచూపేది. పేషెంట్లదగ్గర బంధువులకంటే యెక్కువ ఆదుర్దాపడేది.

సుశీల హౌస్‌సర్జన్ చేస్తూవుండగా మంగమ్మగురించి మరింత తెలుసుకోకలిగింది. రోగులకు తల్లికానీ,కూతురుకానీ, చెల్లెలుకానీ యెంతసేవచేస్తారో అంతశ్రద్ధగా పేషెంట్లకు సేవచేసేది మంగమ్మ. మిగతా నర్సులు రోగులనుచూసి అప్పుడప్పుడు విసుక్కుంటే మంగమ్మమాత్రం యెంతో ప్రేమగా చూసేది. మంగమ్మదృష్టిలో రోగులలో దళితులు, పేదలు అనే తారతమ్యం లేదు. ఎవరయిన రోగి ఆమె చేతి మీదుగా మరణిస్తే ఆమె కళ్ళనీళ్ళు పెట్టుకునేది.

సుశీల నౌకరు రామయ్యతో జబ్బు చేస్తే, హాస్పిటలికి అడ్మిట్ చేశాడు. సుశీల డాక్టర్లతో మాట్లాడితే, ఆపరేషన్ చేయాలని, పెద్దకష్టం లేదు లేదని చెప్పారు. సుశీల హౌస్‌సర్జన్ చేస్తూవుండటంవలన, రామయ్యకు చేయవలసిన పరీక్షలు అన్నీ సక్రమంగా త్వరగా జరిగిపోయినాయి. తర్వాత ఆపరేషన్ విజయవంతంగా జరిగింది. రామయ్య నెమ్మదిగా కోలుకుంటున్నాడు.

ఒకరోజు మంగమ్మకు రామయ్య సుశీలయొక్క నౌకరుఅని తెలిసింది. ఆమెపట్ల అభిమానంతో ఆరోజునుంచి రామయ్యకు సేవ చేయడం ప్రారంభించింది. తన డ్యూటీ కానప్పుడుకూడా వచ్చి రామయ్య యోగక్షేమాలు కనుక్కుని చేతనయిన సహాయంచేసేది.

ఆపరేషన్ అయినతర్వాత 15రోజులకు రామయ్య మరణించాడు. విశాఖకి అతను కోలుకుంటున్నాడని డాక్టర్లు భావించారు. కానీ అకస్మాత్తుగా అతను మరణించడంతో, సుశీలకు పెద్ద 'షాక్' తిన్నట్లు అయింది. అతను చనిపోయాడని వార్త తెలియగానే సుశీల హడావుడిగా హాస్పిటల్‌కు వెళ్ళిచూస్తే రామయ్య బెడ్ పక్కన కళ్ళనీళ్ళు పెట్టుకుని మంగమ్మ కనిపించింది. సుశీల బాధపడింది.

తర్వాత కొద్దిరోజులకు మరొక పేషెంట్‌కు ఆపరేషన్ జరిగింది. ఈసారి డాక్టర్ నాగరాజు, హౌస్‌సర్జన్లలో, "ఈరోగి విషయంలోమనం అంతా తగుశ్రద్ధ వహించాలి. కొద్దిగా సీరియస్‌కేస్. కనుక మంగమ్మను ఈ పేషెంట్ దగ్గరకు రావీయకుండా చూడండి. మరేయితర నర్సునయినా ఈ పేషెంట్ విషయం చూడమని చెప్పండి. మంగమ్మమాత్రంవద్దు!" అన్నారు.

"ఏమి అలాఅన్నారు. మంగమ్మ మనస్టాఫ్‌లోకల్లా మంచినర్సు కదా! తనడ్యూటీ తక్కగా చేస్తుంది వారం రోజులక్రితం రామయ్యగారివిషయం మంగమ్మను చూడమని మీరేకదా చెప్పింది" అంది. సుశీల అర్థంకాక.

"రామయ్య మెలాగూ మరణిస్తాడని నాకు ముందుగానే తెలుసు. అందుకే మంగమ్మను ఆ పేషెంట్ సంగతి చూడమని చెప్పాను. కాని, ఈ పేషెంట్ బ్రతికేందుకు అవకాశం ఉంది. అందుకే మంగమ్మను దగ్గరకు రావీయవద్దంటున్నాను."

సుశీలకు అర్థం అయింది. మంగమ్మపై జరుగుతున్న విష్ణప్రచారాన్ని డాక్టర్లు కూడా నమ్ముతున్నారు.

సుశీల డాక్టరు కోర్సుకాగానే గవర్నమెంటు సర్వీసులో చేరింది. తర్వాత కొద్ది రోజులలోనే వివాహం చేసుకుంది. ఆమెతర కూడా డాక్టరే

(మిగతా 5వ పేజీలో)

కవిగా కుందుర్తి

జె. బాపురెడ్డి

కుందుర్తి పూర్తిపేరు కుందుర్తి ఆంజనేయులు. నిజంగా ఆయన ఆంజనేయులే. చూచిరమ్మంటే కాల్చి వస్తారు. సమాజంలోని కుళ్ళుకు నిప్పుంటించే వీరాంజనేయుడాయన. ఆయన దాటలేని దాశరథుడు లేడు. ఆయనకు జాడ తెలియని నవకవితా సీతలేదు. చూశారూ! నన్నప్పుడే సంప్రదాయం పట్టుకున్నది. ఆంజనేయులు అనేమాట నా నోటి నుండి జారగానే అసందర్భ రామాయణంలో పడ్డాను. ఇంతకూ కవిగా కుందుర్తి పరిచయం చేద్దామని కలం పట్టుకున్నాను. ఆయన వీర కవితావాన్ని చూచి కొంత జడుసుకున్నాను. అయితే, అల్పమైన ఒకఅధ్యయనాన్ని ఇప్పుడు తెలియజేస్తాను. ఆయన కవితలు ఎప్పుడు ఎలా పుట్టాయో తెలుసుకోవడం నిజంగా కొదమ సింహపు పిల్లతో పేలాడే పిల్లవాడిగా భావిస్తాను కుందుర్తి. సామాజికస్పృహ భవిష్యత్తుపై ప్రగాఢ విశ్వాసంఆయన రచనల్లోనిప్రతిపదములో ప్రతిపంక్తిలో ప్రజ్వలిస్తుంటాయి.

ప్రజలను ప్రేమించినవాడు, ప్రగతిని కాముంచినవాడు కుందుర్తి. ఆ ప్రేమను, ఆ కాముసను ఎంతో నిర్భయంగా, కళాత్మకంగా, రసాత్మకంగా ప్రకటించే, ప్రతిపాదించే ప్రతిభావంతుడాయన. అందుచేతనేఆయన భావుకత, కవితావిద్యకి నిశ్చయమైన అనుభూతిని రేకెత్తించే పాఠకుల్ని కదిలించి పేస్తుంది. శక్తివంతమైన శబ్దాలు, అలంకారాలు అయిన భావ శరాలను సంధించివిడుస్తాయి. అందుకే అవి అంత సూటిగా ఏకధాటిగా తమ లక్ష్యాన్ని చేరుకుంటాయి.

లోకంలో ఇంతమందికవితలల్లుతూ ఉంటే, ఏ కొద్దిమందో మాత్రమే ఎందుకు సహకవులవుతున్నారనిఅన్పుడున్నుడు నేను ప్రశాంతంగా ఆలోచిస్తూ ఉంటాను. అప్పుడే నా దృష్టి ఈ కవితా రహస్యంలోకి మళుకు పోతుంది. కవిత్వం అనిర్వచనీయం. అయినా అది అనుభవైకయోగ్యమైన వాస్తవం. అది ఇదీ అని చెప్పరాని కవితయొక్క తత్వం. తెలుసుకున్న భావన శిల్పి, రసానందతత్వవేత్త వర్ణించిన ప్రతి వస్తువులోనుంచి, అపూర్వ కావ్యరత్నాలు జాలువారుతున్నాయి. అలాంటి కవితా మర్మయోగి కుందుర్తి.

వస్తువులో నుంచికాదు కవితపుట్టేది తద్వస్తుగతమైన కవితావనా గర్భం నుంచి కవిత ఆవిర్భవిస్తున్నది. అందుకే అమ్మాయి గురించి వ్రాసిన వాళ్ళంతా భావకవులు కావటంలేదు. ఆకలి గురించి రచన చేసిన వాళ్ళందరూ అభ్యుదయ కవులూ కావటం లేదు. అమ్మాయి ముఖం చంద్రబింబంలా ఉన్నదన్న మొట్టమొదటివాడు కవి వాడూ తర్వాత వాళ్ళు కాపీయిస్టులైనారు. "ఎవరిలో కాళ్ళు

(మిగతా 5వ పేజీలో)

"కుందుర్తి కృతులు" అధునికతెలుగు కవితా జగత్తులో ఉప్పొంగిన చైతన్య సరితలు. ఈ నవజీవన గంగాతరంగాలపై వీలగా తేలియాడే కుందుర్తి మూర్తి ఏలా ఉన్నది? ఆ భావనా బంగాళాలో తడిసిన గుండెల అనుభూతి ఏట్టిది?

దాదాపు 1940 నుండి 1974 వరకు అంటే మూడు దశాబ్దాలకు పైగా మన దేశంలో సాగుతున్న చైతన్యవంతమైన ప్రజోద్యమాల"లో పెలుగు బావుటా పట్టుకొని, ముళ్ళ కిరీటం పెట్టుకొని పరుగెత్తి "కిరణోదయంగా కనిపిస్తాడు కుందుర్తి. సామాన్యుని జీవిత సమస్యల వేనుక, ప్రగతిని పతిపుటించే సామాజిక వ్యవస్థ వెనుక దాగిఉన్న శక్తులను మాటల తూటాలతో వేటాడే పేస్తున్న వాడిగా భాసిస్తాడు కుందుర్తి. సామాజికస్పృహ భవిష్యత్తుపై ప్రగాఢ విశ్వాసంఆయన రచనల్లోనిప్రతిపదములో ప్రతిపంక్తిలో ప్రజ్వలిస్తుంటాయి.

ఇక తెలుగు మహాకవినిగూర్చి ముచ్చటించే అవకాశం వచ్చినప్పుడు. దాన్ని జారవిడుచుకోటం విజ్ఞత కాదనుకున్నాను. అసంపూర్ణంగానే కావచ్చు. అయినా నాకు నచ్చిన, నా రసాత్మకు దర్శనమిచ్చిన అభ్యుదయ కవితాంజనేయుని, అమృతమూర్తిని అవిష్కరించాలనే సాహసించాను.

ఆయన సమగ్ర రచనాద్యుతులు వెలసిన "కుందుర్తి కృతులు" ఆయన సుందర కవితామూర్తికి అక్షరరూపం.

హైదరాబాద్ టెలిఫోన్స్

1-9-1975 నుండి కొత్త టెలిఫోన్ కనెక్షన్లకు దరఖాస్తుదారులు 28-8-1975 తేదీ భారత ప్రభుత్వ గెజెట్ ప్రకటన నెం. జి. ఎస్. ఆర్. 468 (ఇ) ప్రకారం రిజిస్ట్రేషన్ సమయంలో దిగువ తెల్పిన ప్రకారం అడ్వాన్స్ పైకం చెల్లించవలెను.

(1) ఒకటి వర్గం క్రింద కనెక్షన్లకు రు. 5000/-
(2) సాధారణ, ప్రత్యేకవర్గాలక్రింద కనెక్షన్లకు రు. 1000/-

డిపాజిట్ చెల్లించిన తేదీ నుండి ప్రారంభించి టెలిఫోను మంజూరయిన తేదీ వరకు అంతమధ్యకాలానికి వడ్డీ ఇవ్వబడును. ఈ వడ్డీ సేవింగ్స్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలోని ఫిక్స్‌డ్ డిపాజిట్లపైన ఒక సంవత్సరానికి ఇచ్చే వడ్డీ రేటు వర్తించును. డిపాజిట్ తేదీనుండి పూర్తి అయిన నెలలకు అసలులో వున్న వడ్డీ రేటు చొప్పున లెక్కకట్టి చెల్లించబడును.

దరఖాస్తుపారాలు డిస్ట్రిక్టుమేనేజర్ టెలిఫోన్స్, సైఫాబాద్, హైదరాబాద్-500033 నుండి ప్రతికి రు. 10/- చెల్లించి పొందవచ్చును. పూరించిన దరఖాస్తుపారాలు స్వీకరించిన తర్వాత అడ్వాన్సు డిపాజిట్ పైకముకు అవసరమైన డిమాండ్ నోటును కమర్షియల్ బ్రాంచి పంపిస్తుంది.

అడ్వాన్సు డిపాజిట్ చెల్లించిన తేదీ నుండి దరఖాస్తు రిజిస్ట్రేషన్ అమలు అవుతుంది. దరఖాస్తుదారునికి రిజిస్ట్రేషన్ నెంబరు పంపించబడును.

31-8-75 తేదీకి పెయిటింగ్ జాబితాలో వున్నట్టి దరఖాస్తుదార్లుకూడా అడ్వాన్సు డిపాజిట్ చెల్లించుటకు వారికి డిమాండ్ నోట్లు పంపబడినవి. డిమాండ్ నోటు యిచ్చిన తేదీనుండి మూడు నెలలోపు పైకం చెల్లించకపోతే రిజిస్ట్రేషన్ రద్దు చేయబడును. 1-9-75కు పూర్వం రిజిస్ట్రేషన్ సమయంలో చెల్లించిన రు. 10/- దరఖాస్తు రుసుము వాపసు ఇవ్వబడును. విశిష్ట గడువులోపు డిపాజిట్ చెల్లించిన వారికి పెయిటింగ్ జాబితాలో సీనియారిటి లభిస్తుంది.

డిస్ట్రిక్టు మేనేజర్ టెలిఫోన్స్
హైదరాబాద్-500033

వివిధ దేశాల్లో పత్రికలు

ప్రపంచంలో ఎక్కువ పత్రికలు ప్రచురించే దేశం సోవియట్ యూనియన్. ఆ దేశంలో మొత్తం 8,172 పత్రికలు ప్రచురింపబడుతున్నాయి. వీటి మొత్తం సర్క్యులేషన్ 16 కోట్ల 40 లక్షల ప్రతులు. వీటి వార్షిక సర్క్యులేషన్ 87,00 కోట్లు. సోవియట్ యూనియన్‌లో వున్న మొత్తం పత్రికల్లో అత్యధిక సర్క్యులేషన్ వున్న పత్రిక 'ప్రావ్దా' దీని సర్క్యులేషన్ 106 లక్షలు పది లక్షలకు మించిన సర్క్యులేషన్ గల యితర పత్రికలు 'ఇజ్వెస్తియా' (80 లక్షలు). "కామ్సొమోల్ స్కాయా ప్రావ్దా" (ఒక కోటి). "ట్రూడ్" (81 లక్షలు). "సోవియట్ స్కాయా స్పోర్ట్" (37 లక్షలు). "సదువీర్ స్కాయా ప్రావ్దా" అన్న బాలల పత్రిక సర్క్యులేషన్ (95 లక్షలు).

ఇక యితర దేశాల్లో పత్రికలు వాటి సర్క్యులేషన్ చూద్దాం: బల్గేరియాలో "రబోట్నో దెలో" (7,50.000 కాపీలు). హంగెరీలో "నెప్సె జాబదాసాగ్" (8,50,000) డి.జి.డి.ఆర్.లో "నెయూస్ డీట్ష్లాండ్ (10.00.000). క్యూబాలో "గ్రాన్మా" (6,00.000). పోలెండ్‌లో ట్రుబున్‌లుడ్" (8,60.000). రుమేనియాలో "స్కింటియా" (పది లక్షలకు పైగా కాపీలు), జెకోస్లోవాకియాలో "రూడెప్రావో" (పది లక్షలు).

అమెరికాలో అత్యధిక సర్క్యులేషన్ గల పత్రిక "న్యూయార్క్ టైమ్స్". అదివారం పూట ఈ పత్రిక 15 లక్షల కాపీలు. మిగతా రోజుల్లో 9 లక్షల కాపీలు ప్రచురింపబడతాయి. పశ్చిమ జర్మనీలో "డీ వెల్ట్" పత్రిక సర్క్యులేషన్ 8 లక్షలు. "బిల్‌జీటుంగ్" పత్రిక సర్క్యులేషన్ 50 లక్షలు. ఎక్కువ దేశాల్లో అత్యధిక సర్క్యులేషన్ వున్న పత్రిక జపాన్‌లో వుంది. దీని పేరు "అషాహి" దీని సర్క్యులేషన్ ఒక కోటి. "యొమురై" సర్క్యులేషన్ 83 లక్షలు. "మైనిచి" సర్క్యులేషన్ 78 లక్షలు.

—'వసంత'

సాంస్కృతిక పురోగతి

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత రాష్ట్రంలో సాంస్కృతిక కార్యక్రమాల ప్రోత్సాహానికి, నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం పరంగా మూడు అకాడమీలను స్థాపించింది. 1957లో సాహిత్య అకాడమీ, సంగీత నాటక అకాడమీ. 1961లో లలితకళా అకాడమీ ఏర్పడినాయి. ఈ మూడు అకాడమీలు ఒకే బోటు, కలిసి పనిచేయటానికి వీలుగా రవీంద్రభారతి ఆవరణలో "కళాభవన్" నిర్మాణం జరిగింది. 1965 నుంచీ ఈ మూడు అకాడమీలు అందులోనే పని చేస్తున్నవి. ఈ అకాడమీల పేర్లు కొంతవరకు వాటి కార్యక్రమాలను సూచిస్తున్నవి. సాహిత్య అకాడమీ భాషా సాహిత్యాలకు సంబంధించి పనిచేస్తున్నది. ఇందులో తెలుగుకు ప్రాధాన్యం ఉన్నప్పటికీ ఉర్దూ, సంస్కృతం, హిందీ భాషా సాహిత్యాలకు కూడా తగినంతగా ప్రోత్సాహం లభిస్తున్నది. సంగీతం, నృత్యం, నాటకం, లలిత చిత్రాలకు సంబంధించి సంగీత నాటక అకాడమీ. లలితచిత్రాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక పథకాలు అమలు పరుస్తున్నందున అకాడమీ ఆ విషయంలో శ్రద్ధ వహించవలసిన అవసరం లేదు. ఇక సంగీతం, నృత్యం, నాటకం-ఈ మూడు కళలను ఒకే అకాడమీకి అప్పగించడం జరిగింది. కర్ణాటక సంగీతంతోపాటు హిందూస్థానీ సంగీతం. కూచిపూడి నృత్యంతోపాటు భరతనాట్యం ఏగైరా నృత్యాలు. తెలుగు నాటక సమాజాలతోపాటు ఇతర భాషల నాటక సమాజాలు తమ అకాడమీ ప్రోత్సాహాన్ని, సహాయాన్ని పొందుతున్నవి. లలితకళా అకాడమీ చిత్రలేఖనం, విగ్రహశిల్పం మొదలైన కళలకు సంబంధించింది. ఇందులో ప్రముఖం చిత్రలేఖనమే ఎక్కువ ప్రోత్సాహం పొందుతున్నది. గుడుదేవుడు రవీంద్రనాటకరూపకర జయంతిని పురస్కరించుకొని వివిధ రాష్ట్ర రాజధానులలో జాతీయ నాటకశాలల నిర్మాణం జరిగింది. వానిని పురస్కరించుకొని హైదరాబాదులో "రవీంద్రభారతి" నిర్మాణం జరిగింది. సంగీత కచేరీలకు, నృత్య నాటక ప్రదర్శనాలకు ఎంతో అనువుగా ఉన్న ఈ రవీంద్రభారతి జంటనగరాలకు ఒక వర ప్రసాదం వంటిది. ఇందులో సంవత్సరం పొడుగునా ఏదో ఒక ప్రదర్శనం జ

కవిగా కుందుర్తి

(శివ పేజీ తరువాయి)

తెగిన ఒంటరి ఒంటెలాగుంది జీవితి" అని అన్నవాడు ఆమాంతం మహాకవి అయినాడు. మాట కొంచెం మార్చి నడుం విరిగిన గుర్రంలాగున్నదనే వాడు కవిగా తూలిపోతాడు. అమ్మాయిఉంటుంది. జారిపోతుంటుంది ఆకలి ఉంటుంది. సామాన్యుడు ఉంటాడు.అవి వస్తువులు. వాటిని గురించి కవి భావించే తీరు మారుతుంది. వాటిలో కవిదర్శించే సత్యం మారుతుంది. మామూలుగా కనిపించే సత్యంలోని సత్యం; కల్పిత సత్యం కవితా సత్యం. కల్పన అంటే సత్యమైన సత్యకల్పన. ఆదాగినసత్యంలో నుంచి కవిత ఆవిష్కృతమౌతున్నది. అది ఏదో ఒక ప్రక్రియలోనే పుట్టదు. అది పద్యంలోనూ పుట్టవచ్చు గేయంలోనూ పుట్టవచ్చు వచన గేయంలోనూ పుట్టవచ్చు.

ఈ రహస్యం తెలిసిన జీవులను కవిత వరిస్తుంది. తెలుగు జాతిఅదృష్టమా అనే ఈ రహస్యాన్ని గ్రహించిన కొద్దిమంది ఆధునిక కవులలో కుందుర్తి ఒకరు. ప్రణయాన్ని,ప్రకృతిని ఇతరులకు వదిలిపెట్టి, ఆయన ప్రజాజీవితాన్ని ప్రగతిపథాన్ని కవితావస్తువుగా ఎన్నుకున్నారు. ఎద్దాన్ని గేయాన్ని పాళ్ళ స్నేహితులకు వదిలేసి వచనాన్ని లేక గద్యాన్ని నాగలిగా చేబట్టి తెలుగు కవితా సీమల్లో దున్నేస్తున్నారు. రాళ్ళలో రసాలుపండిస్తున్నారు. బ్రతుకు చీకట్లలో క్రాంతి మేళాలు నాటేస్తున్నారు.

ప్రగతిశీలి, ప్రయోగశీలి కుందుర్తి ఆయనకు తనదైన ఒక దృష్టి ఉంది. అందుకే తనదైన ఒక సృష్టి ఉంది. ఈ దృష్టి ఆయన దేనిమీద సారించినా నూతన సృష్టి జరుగుతుంది. ఆ దృష్టి చీమలమీద పడ్డా, భామల మీద పడ్డా, పూలమీద పడ్డా, పురుగుల మీద పడ్డా ఆయన మహాకవే అయినాడు. అయితే ఆయన దృష్టి ప్రజలమీద, ప్రగతిమీదపడటం తెలుగు జాతి అదృష్టం.మానవతా శక్తుల సుకృతం. ఆయన రచన పద్యంలో సాగినా, గేయంలో సాగినా ఆయన ప్రతిష్ఠకు లోటుండేది కాదు. అయితే ప్రాచీన కావ్యాల్లో పద్యాల పద్య పలికి ఉడగం చేసి అస్పష్టంగా ఉండిపోయిన గద్యం నోటు నుండి అది కుందుర్తి చేతిలోపడింది. తెలుగు సరస్వతి వీరవిహారానికి విప్లవానంద నందనంఅయింది. నవజీవన ఋతువులుగా, నవోదయ దీప్తులుగా కుందుర్తి కృతులుగా రూపొందింది.

"కుందుర్తి కృతులు" పదునాలుగు కళాఖండాలుగా, ప్రజా శక్తి కోదండాలుగా విరిసినవి, వెలసినవి. "వసంగరా" మొదలు "తక్ ఏమిటి" వరకు సాగిన ఈ కవితా క్షేత్ర యాత్రలో కవిగా కుందుర్తి దర్శించని జనతా సమస్యల సంతలు లేవు. బాధాగాథల ఆడపులు లేవు. ప్రశ్నల జడివానలు లేవు. చీకటి కోటలు లేవు. వెలుతురు బాటలు లేవు. ఆయన ఆలోచనలకు, ఆవేదనలకు అంతు లేదు. ఆయన ఆశయాలకు, ఆదర్శాలకు విశ్రాంతి లేదు.

"నీచే పెనుగాలిలాగ
నా చేతి కలం లాగ
నవా నవా నవా నవా
నడిచే విప్లవ సైన్యం
జయిస్తుంది, జయిస్తుంది"

అనే ఆశాభావంతో నయాగరా జల పాతంలా నిత్యచైతన్య గీతాలు ఆలపిస్తున్నాడు కుందుర్తి. అయితే విప్లవ స్వేచ్ఛా స్వాతంత్ర్యాల బాట"

"నిత్యజీవితంలో జరిగే సంఘర్షణలను
నిరాకరించలేదు నా కవిత"

"నిత్యాన్ని సంబోధించి పిల్చాలిపే బాధ్యత నాది
ఉనుము వెండితెర మీద ఉదయ సూర్యుని పాత్ర
నిత్యాన్ని సంబోధించి పిల్చి రించే తత్వం నాది
నేటిమీద భవిష్యత్తు చాటిన క్షేత్ర యాత్ర"

"బ్రతుకు సముద్రం ఉప్పు నీటి లోతుల్లో పర్యటిస్తాను
చారికిన సత్యాల ముత్యాలు గీతాల గోతాలకెత్తిస్తాను
నవకవనం భవన నిర్మాణంలో కవులందరినీ పని చేయిస్తాను
జగతి గుండెలోని మూగ జీవాల సంగీతాలు పైకి తీస్తాను"

కుందుర్తి కవితామూర్తి సామాన్యుని సంక్షేమానికి కట్టుబడింది. ఆయన ఒక రాజకీయ వాదానికో, ఏదో ఒకనినాదానికో దాసుడుకాడు. "అయాకాలలో ఏవేవో కార్యక్రమాలు అమలు పరిచడం ద్వారా నేటినిర్జీవ సాంఘిక వ్యవస్థను మార్చుకోవలో తెల్సుకోవలసిన ప్రధాన బాధ్యత రాజకీయవేత్తలది. వారుచేసే కృషికి దోహదకరంగా రచనచేస్తూ అభిప్రాయాల్ని ప్రకటిస్తూ వారి పని విప్లవోన్ముఖులుగా తయారు చేయటం ఈనాటి కవియొక్క బాధ్యత. స్థూలంగా ఇది నా దృష్టి అంటాడు కుందుర్తి "ఇదీ నాదారి నిజానికి తొలిపలుకుల్లో "ఇదీనాదారి" అనేతన తొలుపుకులు కావు. కుందుర్తి కవితాత్మకు అద్దం పట్టిన అద్భుత కవితా ఖండికగా పేర్కొనవచ్చు. ఆయనను మానవ కల్యాణం కోసం కృషిచేసిన మహనీయులందరూ ఆకర్షించారు. ఉత్తేజపరిచారు. మార్క్సువాదంలో ప్రగాఢ విశ్వాసం ఉన్నవాడైనా, నెహ్రూ, గాంధీ. టాగూరువంటి మానవతావాదులపట్ల తనకున్న భక్తివిశ్వాసాలను సుందర కవితా దీపాంజలిపట్టి ప్రకటించాడు. తనగురువుగా భావించిన విశ్వవాది సత్యనారాయణగారికి "విశ్వనాథ పట్టాభిషేకానికి" అనే కవితతో కుందుర్తి సమర్పించిన ప్రకంపనాత్మక పత్రము. ఆయన సహృదయతకు, హృదయ వైశాల్యతకు అక్షరసాక్ష్యము కన్నతల్లి కన్నుమూసినపుడుకుందుర్తిలో పొంగిన ఆవేదనా తరంగాలు రగిలించిన "మాతృగీతం" అద్భుత గీతం.

"నాగుండె నదిలోపచ్చిన వరదలా
పొంగుతున్నది
నరనరాల్లో జీర్ణించిన నా మార్క్సిస్టు
మదురోహాలు
భారతీయ వేదాంతభావనకు లొంగి
పోతున్నవి"

"అమ్మ" అనే అమృత భావనలో అందరూ పసిపిల్లలైపోతారు. అందుకే హిమాలయోన్నతమైన కుందుర్తి భావనా శిఖరాలు తల్లిఒడిలో జారిపోయాయి.

"ఎందుక్కన్నావమ్మా నీ బంగారు
కడుపున
ఇంత జాలిలేని మూర్ఖుణ్ణి
చలనంలేని స్థాణువును
ఎంత ఈదినా పలకని
ఈ చెడుదు బొంగు వేణువును"

అని తన ఆత్మఘోష వినిపిస్తాడు. ఇలా అనగలిగిన కొడుకునుచూచి ఏ తల్లైనా మూర్ఖుడనుకోదు - వేదాంతి అనుకుంటుంది. స్థాణువు అనుకోదు. చైతన్య నిధానం అనుకుంటుంది. ఆయన సుందరస్వప్నాలకు కరుతున్న అభ్యుదయ భావన హర్మ్యాన్ని అధునికత సౌందర్యాన్ని మోసుకున్న తరతరాల భారతీయ సంస్కృతీ సంప్రదాయాల పునాదుల్ని ఒక్కసారి అలా తట్టిచూపిస్తాడు తనమాతృగీతంలో.కుందుర్తి సాహిత్యం అంతా ఒకవైపు-ఈ మాతృగీతం ఒకవైపు

కరువు వచ్చినా, వరద వచ్చినా, పండుగ వచ్చినా, యుద్ధం వచ్చినా కుందుర్తి గుండెలో సామాన్యుడు గూడుకట్టుకుంటాడు. చరిత్ర అయిన్ని పిలిచినట్లు ఉలిక్కిపడతాడు. వెలుగు తీరాలకు ప్రయాణం కడతాడు. "వృత్తాన్ని వదిలేసి మానవీ వృత్తాన్ని స్వీకరించా"డని. "కవితనుఅల్లరిపట్టా"డని. "పండితుడు దోపిడీదారు మాత్రమే నని వాదించా"డని. "పాఠకుడు రసజ్ఞుడని ప్రతిపాదించా"డని. తనమీద తెచ్చిన "అభియోగాలను"చెక్కచేయకుండా తనదారిన తాను వెళ్ళిపోతుంటాడు. "సామాన్యుని దగ్గరి పట్టాన్ని. సంప్రదాయపు చెరువు తెగ్గొట్టిన ప్రమాదపు నీటి మట్టాన్ని" అని స్వాభినందన చేసుకుంటాడు. "మేఘాల్ని కవ్విస్తాను, పొలాల్నివిస్తాను" అంటూ ఏదో రసావేశంలో తేలిపోతాడు.

వచన కవితలో ఆశ, ఆచార్ల గారమ్మాయి, శకుంత ఏమిటి వంటి నాటికలు సృష్టించి, భగవంతునికి బహిరంగలేఖలు వ్రాసి, వేకువ వెలుగుల్లో చీకటిలోకాలను స్నానమాడించి మార్పుకు స్వాగతం పట్టిన మహోజ్వల జ్వాలగా భావిస్తాడు కుందుర్తి సృజనాత్మకతకు, మౌలికతకు తన కవితలలో కోటలు కట్టాడు. ఆయన కృతులు ఆశాజ్యోతులు- భవిష్యత్ మానవాకృతులు

పన్ను చెల్లింపుదారులకు రాయితీలు

పన్నుల చెల్లింపు సక్రమంగా జరగడానికి ప్రభుత్వం ఇటీవల అనేక ప్రోత్సాహక చర్యలు తీసుకొన్నది. పన్ను చెల్లింపుదారులకు కొన్ని రాయితీలుకూడా ఇవ్వడం జరిగింది. ఇందుకోసం శాసన సంబంధమైన కొన్ని చర్యలు తీసుకోబడ్డాయి.

జీవితబీమా ప్రీమియంలు చెల్లించే వారికి జనరల్ ప్రావిడెంటు ఫండుకు నెలానెలా డబ్బుకట్టేవారికీ, అదాయం పన్ను చెల్లింపులో ఇప్పటికే. కొన్ని రాయితీలు లభిస్తున్నాయి. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండు డబ్బు కట్టేవారికి. తపాలాసేవింగ్స్ బ్యాంకులో పడి, లేక ఎన్‌హెచ్‌సి సంవత్సరాల క్యూములేటివ్ డెపాజిట్లు చేసేవారికి కూడా ఇప్పటి నుంచి ఈ రాయితీలు లభిస్తాయి. వ్యక్తుల, హిందూ అవిభక్త కుటుంబాల విషయంలో అదాయం పన్ను నుంచి మినహాయింపు లభించే మొత్తాన్ని మొత్తం అదాయంలో 14 శాతానికి పెంచారు.అలాగే ఇలా మినహాయింపు లభించే మొత్తం వ్యక్తుల విషయంలో 20 వేల రూపాయలకూ హిందూ అవిభక్త కుటుంబాల విషయంలో 30 వేలకు మించకూడదు.

ప్రభుత్వ సెక్యూరిటీలు, బ్యాంకు డిపాజిట్లు, భారతీయ కంపెనీలు లేక సహకార సంఘాలలో షేర్లు. యూనిట్ ట్రస్టు ఆఫ్ ఇండియా, గృహ నిర్మాణ బోర్డులు మొదలైన వాటిలో పెట్టుబడులుపెట్టే వ్యక్తులు, హిందూ అవిభక్త కుటుంబాలు ఆ పెట్టుబడుల నుంచి లభించే అదాయంలో మూడు శాతదాకా పన్నునుంచి మినహాయింపు పొందవచ్చు. యూనిట్ ట్రస్టువారి యూనిట్లలో పెట్టుబడి పెట్టడంద్వారా లభించే అదాయంలో రెండువేలరూపాయలదాకా పన్నునుంచి మినహాయింపు పొందడానికి వీలు కల్పించారు.

గృహ నిర్మాణ కార్యకలాపాలను ప్రోత్సహించడం కోసం 1970 మార్చి తరువాత నిర్మాణం పూర్తయిన నివాస భవనాల వార్షిక విలువపై అయిదేళ్ళ దాకా 1,200 రూపాయల మేరకుతగ్గించారు. స్వంతవాడలో నివసిస్తున్న, లేక అద్దెకు ఇచ్చిన ఇళ్ళ విలువలో లక్ష రూపాయలు సంవత్సరపన్ను నుంచి మినహాయించారు.

అంధత్వం, లేక ఇతర విధాలైన శారీరక అంగవైకల్యం ఉన్న పన్ను చెల్లింపుదారుడు తన మొత్తం అదాయంలో పదువేల రూపాయలదాకా పన్ను నుంచి మినహాయింపు పొందవచ్చు.

మొత్తం అదాయం 12 వేలకుమించని వ్యక్తికి తనపై ఆధారపడి ఉన్నవారి పూర్తికాలపు వీద్యా ధ్యాసం కోసం ఖర్చుచేస్తే, అతనికి సంవత్సరానికి 2వేల రూ. మేరకు అదాయం పన్ను నుంచి మినహాయింపు లభిస్తుంది. అయితే నిర్దిష్టమైన కొన్ని కోర్సుల విషయంలో మాత్రమే ఈ ప్రయోజనం లభిస్తుంది.

వ్యాపార, పారిశ్రామిక సంస్థల వారుచేసే ఉత్పత్తికి దోహదంచెయ్యని వ్యయాన్ని నిరుత్సాహ పరిచేందుకు పన్ను చట్టాలను క్రమంగా కట్టుదిట్టం చేశారు. తమ సంస్థలకుచెందిన అతిథి గృహాలపై జరిగే అనవసరమైన ఖర్చును అదుపు చెయ్యడానికి గట్టి చర్యలు తీసుకొన్నారు. ప్రకటనల మీదా, కానుకగాఇచ్చే వస్తువులమీదా చేసే వ్యయంమీద పరిమితులు విధించారు.

పర్సాయిదారే
మీకు కావలసిన పర్సాయిదారీ ప్రేమలు
మరియు దుస్తులు:
హూ రిమ్
హనుమాన్ వ్యాయామశాల ఎదుట
దుల్దాల్‌జంగ్, హైదరాబాద్
స్త్రీలు మరియు పిల్లలకు పర్సాయిదారులు

గొప్ప ప్రారంభం!
25వ డిసెంబరు రోజు
వస్త్రాలు పౌరిచే భారీ షాపింగ్ షో రూము
స్త్రీలకు కావలసిన ప్రత్యేక వస్త్రాలు
*బనారసు *ధర్మవరం *నారాయణపేట్ *గద్వాల
* పోచంపల్లి *కంజీవరం * వెంకటగిరి *బెంగుళూరు.
దర్శించండి
హ్యాండ్లూమ్ బజారు
బాగ్ లింగంపల్లి రోడ్ హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నెం. 50/75-76 టెండర్లను కోరుతూ ప్రకటన తేదీ: 2-12-75 3వ పేజీలు

క్రింద తెల్పిన పనులకు అర్హులైన, రిజిస్టరైటిటెండరు మరియు పైగా తరగతిలోని కంట్రాక్టర్ల నుండి మరియు ప్రముఖ పేపర్ల నుండి సూపరింటెండింగ్ ఇంజనీరు, ఆర్ అండ్ బి సర్కిల్ నిజామాబాదు వారిచే ఆయా పనుల కెదురుగా తెల్పిన తేదీలలో మధ్యాహ్నం 3-00 గంటల్లోగా చేరునట్లు పిలువ చేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు అదే రోజున మధ్యాహ్నం 3-30 గంటలకు తెరువబడును. టెండర్లు లేదా వారి అధికృత ప్రతినిధులు హాజరగుటకు అనుమతి నీయబడినది.

క్ర. సం.	పని పేరు	అంచనా విలువ	టెండరు ఫారం వెల	టెండరు డిపాజిట్	బయానా డిపాజిట్	టెండరు ఫారం అమ్మే తేదీ	టెండరు స్వీకరించే తేదీ	టెండరు తెరువు తేదీ	పని పూర్తి చేయు కాలము	బిల్లులు సమర్పించు తేదీ	టెండరు చెల్లుబడి కాలము
1	2	3	4	5	6	7	8	9	10	11	12
1.	నిజామాబాదు జిల్లాలో కి. మీ. 29.20 నుండి 40.80వరకు నిజామాబాద్-నర్సిరోడ్‌లో ఇంప్రూవ్‌మెంట్లు.	రు. 8 85 లక్షలు	ఎల్. సి	రు. 13.275/-	రు. 8.850/-	ఎఫ్ ఎస్‌డి మరియు ఎ ఎస్ డికు గాను రన్నింగ్ బిల్లుల నుండి 7½% రికవరు చేయబడుతుంది.	పద్దెనిమిది నెలలు	రు. 52-25	16-1-76	19-1-76 మరియు 20-1-76	24-1-76

గమనిక:-

1. టెండరు షెడ్యూళ్ళకై దరఖాస్తుల పెంట పై పనికి టెండరు చేయుటకు అర్హతగా ఒజుపును జతపర్చాలి.
2. టెండరు డాక్యుమెంట్ల ఖరీదును ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు. ఆర్ అండ్ బి డివిజన్, నిజామాబాదు పేరిట ప్రభుత్వ ట్రెజరీ లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు మరియుదాని బ్రాంచీలలో డిగువ హెడ్ ఆఫ్ ఎకౌంట్ "882-క్యాష్ రెమిటెన్సెస్.అండ్ అడ్జస్ట్‌మెంట్స్ బిట్వీన్ ఆఫీసర్ రెండరింగ్ ఎకౌంట్సు బిసేమ్ ఎకౌంటెంట్ జనరల్-III డబ్ల్యు రెమిటెన్సెస్ - III అదిర్ రెమిటెన్సెస్(ఎ) ఐటమ్స్ అడ్జస్టబుల్‌పైన డి.డబ్ల్యు. ఎమౌంట్ ఆఫ్ డిపాస్ట్ ఆఫ్ టెండరు డాక్యుమెంట్స్" చెల్లింపు పదరు పత్రానును టెండరు డాక్యుమెంట్లకై పంపే దరఖాస్తులో జతపర్చి పంపాలి. టెండరు డాక్యుమెంట్ల ఖరీదు ఎట్టి పరిస్థితులలోనూ వాపసు ఇవ్వబడదు.
3. ప్లానులు మరియు స్పెసిఫికేషన్లలో టెండరు డాక్యుమెంట్లను పైన తెల్పిన విధంగా పని చేయు ఏ రోజునైనా కార్యాలయపు వేళల్లో పొందవచ్చును
4. ధరావతు చెక్కాన్ని క్రింద తెల్పిన హెడ్ ఆఫ్ ఎకౌంటు "కె-డిపాజిట్ అండ్ అడ్వాన్సెస్ (బి) డిపాజిట్స్ నాట్ బెరింగ్ ఇంట్రస్ట్-843 సివిల్ డిపాజిట్ సెక్యూరిటీ డిపాజిట్ ఎమౌంట్‌బర్డ్స్ ఎర్నెస్ట్ మని డిపాజిట్"కు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఆర్ అండ్ బి, డివిజన్ నిజామాబాదు పేరిట చెల్లించాలి. చెక్కులు అంగీకరింపబడవు.

ఎల్. జె. రెడ్డి
సూపరింటెండింగ్ ఇంజనీరు (ఆర్ అండ్ బి)
నిజామాబాదు సర్కిల్, నిజామాబాదు.

DIPR-1572 Advt 75

హస్త వాసి

(శివ పేజీ తరువాయి)

ఆర్మీలో పనిచేస్తున్నాడు. పెళ్ళిఅయిన కొద్ది రోజులకి సుశీల ఉద్యోగానికి రాజీనామా చేసి భర్తతో లక్నో వెళ్ళిపోయింది.

రెండు సంవత్సరాలు గడిచాయి. సుశీల గర్భవతి అయింది. పురిటికి పుట్టింటికి వచ్చింది. హాస్పిటల్‌లో పురుడు పోసుకోవడానికి యేర్పాట్లు జరిగాయి. ఒక స్పెషల్ రూము కూడా తీసుకున్నారు. సుశీలకు ఆ రోజు కాన్పులు వచ్చాయి. సుశీల, ఆమె తల్లి, తండ్రి హాస్పిటల్‌కు టాక్సీలో వెళ్ళారు. అంతకుముందు సుశీల తండ్రి, కామ్య విషయం లేడీ డాక్టరుతో సంప్రదించారు. 35 సంవత్సరాల వయస్సులో తొలి కాన్పు కనుక కష్టం అవుతుందని సుశీల తల్లి,తండ్రి భయపడ్డారు. దానికి,తగినట్లుసుశీలకు వారం రోజుల ముందుగా నొప్పులు వచ్చాయి.

సాయంత్రం 6 గంటలకు వారు హాస్పిటల్‌కు చేరుకున్నారు. గబగబా వెనక్కి టీ వాళ్ళు పైపు నడుస్తున్నారు. ఒక నర్సు లేడీ డాక్టరు కోసం ఫోన్ చేసింది. ఇంతలో "డాక్టరుసుశీలా!" అని ఏటుపు వినిపించింది. సుశీల అటువైపు చూసింది. మంగమ్మ కనిపించింది. దగ్గరకు వచ్చి "నమస్కారం అండీ! నన్ను ఈ పథ్యనే ఈ హాస్పిటల్‌కు పోస్టు చేశారు. మిమ్మల్ని చూసి చాలాకాలంఅయింది. ఒకరోజు మీ యింటికి వచ్చి కలుసుకుందామనుకుంటున్నాను..... మీరే వచ్చారు... చాలా సంతోషం. మీరు తెలివరి కోసం యిక్కడకువస్తున్నట్లు డాక్టరుగారు చెప్పారు. నేను దగ్గరుండి మీకు పురుడు పోస్తాను. మీరేమీ భయపడనక్కరలేదు. నిశ్చింతగా వుండవచ్చును" అంది ఆప్యాయంగా.

సుశీలకు గుండెల్లో రైళ్ళు పరుగెత్తాయి. మంగమ్మ హస్తవాసి మంచిదికాదనీ, ఆమె చేతి మీదుగా చాలా మంది మరణించారని సుశీలకు యింకా బాగా జ్ఞాపకంవుంది. అటువంటి మంగమ్మ పెటర్నిటీ వార్డులో తనకు సేవ చేస్తానంటే. యిక విడ్డ ద్రతికినట్లే! మంగమ్మ గాలిసోకితే, తన శిశువుకు యేదైనా ప్రమాదం జరుగవచ్చును. లేదా మరణించవచ్చును కనుక ఈ హాస్పిటల్‌లో పురుడు పోసుకోవడం మంచిదికాదు. సుశీల యిలా ఆలోచిస్తూ వుండగా మంగమ్మ "నేను యివ్వాడే అయిదవ వార్డులో ఇంజక్షన్లు యిచ్చి వస్తాను" అంటూ హడావుడిగా వెళ్ళిపోయింది. సుశీల తండ్రితో "నాన్నా! నాకు ఈ హాస్పిటల్‌లో పురుడు పోసుకోవడము యిష్టంలేదు. ఏదైనా ప్రయివేట్ నర్సింగ్ హోమ్‌కు వెళ్దాము కారణం అడగకండి... తర్వాత చెపుతాను" అంది. తండ్రి సరేనన్నాడు.

వెంటనే కారులో వాక్ ప్రయివేట్ నర్సింగ్‌హోమ్‌కు వెళ్ళారు. దోవలో తండ్రి అడిగితే, తన నిర్ణయానికి కారణం చెప్పింది. తండ్రి నవ్వి "నీవింకా చాదస్తం. అవిడ నీ దగ్గరకు వస్తే కొంపమునిగిపోతుందా? నీదింకా మూఢనమ్మకం" అన్నాడు నవ్వుతూ. "నీకు తెలియదు నాన్నా! మంగమ్మ చేతిమీదుగా చాలామందిమరణించారు" అంది. "ఏహుూ చావడానికి సిద్ధంగా వున్న కేసులు ఆమెకు అప్పగించి వుంటాడు" అన్నాడు తండ్రి.

సుశీలకు కాన్పు కష్టం అయింది. ఆమెకు మూడు సీసాల రక్తం యివ్వవలసివచ్చింది. గ్లూకోజ్ కూడా యిచ్చారు కానీనటికి స్పృహవచ్చింది. తల్లి, తండ్రి యెంతో ఆనందించారు.

"ఇక భయంలేదు. ఆమెకు తెలివి వచ్చింది. పిల్లవాడు కూడా బాగానే వున్నాడు" అంది డాక్టర్.

సుశీల భర్త మర్నాడు హైదరాబాద్‌కు విమానంలో వచ్చాడు. అతనికి టెలిగ్రామ్ అందగానే, లక్నో నుంచి బయలుదేరి వచ్చాడు. భార్య, పిల్లవాడు క్షేమంగా వున్నారని తెలిసి సంతోషించాడు.

రెండురోజులతర్వాత సుశీల భర్తకు అన్నివిషయాలు తెలిసాయి. అంతు ఆశ్చర్యపోయాడు.

"ఏమిటి సుశీలా? నువ్వు హాస్పిటల్‌లో పురుడుపోసుకోనని చెప్పి పారిపోయివచ్చావటగా!ఏమిటికారణం! అని అడిగాడు. సుశీల జరిగినసంగతి వివరంగా చెప్పింది.

"ఆ మంగమ్మ అంటే నాకు అసహ్యం. అవిడ నాకు పురుడు పోస్తానంది. అవిడ చేతిమీదుగా చాలా మంది మరణించారు. అవిడ గాలి సోకితే, మనబాబుకు యేమయినా అవుతుందని భయంవేసింది." అంది సుశీల. ఆమెభర "నీదంతా చాదస్తం ఇలాంటి మూఢనమ్మకాలు పెట్టుకోకూడదు" అని నవ్వివూరుకున్నాడు.

తర్వాత మంగమ్మ మరొక హాస్పిటల్‌కు ట్రాన్స్‌ఫర్ అయింది.అక్కడ చక్కగా, పని చేసి మంచిపేరు సంపాదించుకుంది, ఆమె క్రమశిక్షణతో పనిచేసి, నర్సులకు ఆదర్శప్రాయంగా వుంది.

పదిహేను సంవత్సరాలు గడిచాయి. మంగమ్మ హాస్పిటల్ నర్సుగా దీక్షతో, చక్కగా పనిచేసి, యెందరికో సేవచేసి, మంచిపేరు తెచ్చుకుంది, ఆమెకృషి ప్రభుత్వం యిన్నాళ్ళకు గుర్తించి, ఈనాడు ఆమెను గౌరవించింది.

ఏ పైరుకైనా
సక్రమమైన పోషణకు-సమృద్ధియైన పంటలకు
సుఫల 15:15:15 + యూరియా



మార్కెటింగ్ విభాగము
ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి.
(కేంద్రప్రభుత్వయాజమాన్య సంస్థ)
ఆంధ్రప్రదేశ్ రీజినల్ ఆఫీస్
5-10-173 పత్తిమైదాన్ రోడ్,హైదరాబాద్-500 004
सुफला

Kiran-PCI-I